70వ అధ్యాయం

٧٠ـ بَابُ فَضْلِ الاخْتِلَاطِ بِالنَّاسِ

సహజీవన శ్రేష్ఠత

وَحُضُورِ جَمْعِهِمْ وَجَمَاعَاتِهِمْ وَمَشَاهِدِ الْخَيْرِ، وَمَجَالِسِ الذِّكْرِ مَعَهُمْ، وَعِيَادَةِ مَرِيضِهِمْ، وَحُضُورِ جَنَائِزِهِمْ، وَمُوَاسَاةِ مُحْتَاجِهِمْ، وَإِرْشَادِ جَاهِلِهِمْ، وَغَيْرِ ذَلِكَ مِنْ مَصَالِحِهِمْ لِمَنْ قَدَرَ عَلَى الأَمْرِ بِالْمَعْرُوفِ، وَالنَّهْيِ عَنِ الْمُنْكَرِ وَقَمَعَ نَفْسَهُ عَنِ الإِيذَاءِ ، وَصَبَرَ عَلَى الأَذَى

సహజీవనం అంటే తోటివారితోపాటు ప్రజా సముదాయాలకు, సంఘాలకు, పుణ్యక్షేత్రాలకు, దైవధ్యాన సమావేశాలకు హాజరుకావటం. వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించటం, జనాజా నమాజుల్లో పాల్గొనటం, అభాగ్యులకు చేయూత నివ్వటం, అమాయకుల్ని సన్మార్గంపై నడిపించటం తదితర పుణ్యకార్యాల నిమిత్తం ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకోవడం అని అర్థం. దానికోసం తాము మంచిని ఆదేశించి చెడులను నిర్మూలించగలిగేవారయి ఉండాలి. ప్రజలకు హాని తలపెట్టకుండా జాగ్రత్త పడాలి. ఇతరుల నుండి ఎదురయ్యే కష్టాలపై సహనం వహించాలి.

اعْلَمْ أَنَّ الاخْتِلاطَ بِالنَّاسِ عَلَى الوَجْهِ الَّذِي ذَكَرْتُهُ هُوَ المختار الذي كان عليهِ رسولُ اللهِ ﷺ وسائِرُ الأنبياءِ صلواتُ اللهِ وسلامُه عليهم، وكذلك الخُلفاءُ الرَّاشدونَ، ومَنْ بعدَهُم مِنَ الصَّحَابةِ وَالتَّابعِينَ، وَمَنْ بَعدَهُم مِنْ عُلَماءِ المُسْلِمينَ وَأَخيارِهِم، وَهُوَ مَذْهَبُ أَكثَرِ التَّابعينَ وَمَنْ بَعدَهُمْ، وَبِهِ قَالَ

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు :

ఒక విషయం తెలుసుకోండి, ప్రజలతో కలిసిమెలిసి ఉండటం గురించి నేను చెప్పిన పద్ధతే అభిలషణీయమైనది. దైవప్రవక్త (సల్లం), ఇంకా ఇతర దైవ ప్రవక్తలు, సన్మార్గగాములైన ఖలీఫాలు, ఆ తర్వాత ప్రవక్త సహచరులు వారి అనుచరులు, ఆ తర్వాతి కాలంలో వచ్చిన ముస్లిం సమాజంలోని పండితులు పుణ్యాత్ములు - అందరి

الشَّافِعِيُّ وأَحْمَدُ، وَأَكْثَرُ الفُقَهَاءِ رضي الله عنهم أجمعينَ، قال الله تعالى: ﴿وَتَعَاوَنُوا عَلَى ٱلْبِرِّ وَٱلتَّقْوَىٰ﴾ [المائدة: ٢] والآيات في معنى ما ذكرتُه كثيرة معلومة.

విధానం కూడా ఇదే! అత్యధిక మంది తాబయీన్లు, ఆ తరువాత వచ్చినవారి విధానం కూడా ఇదే. ఇమామ్ షాఫయీ, ఇమామ్ అహ్మద్ ఇంకా చాలామంది ధర్మవేత్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉంది. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"మంచికి, దైవభక్తికి సంబంధించిన పనుల్లో పరస్పరం సహకరించుకోండి."
(అల్ మాయిదా : 2)

నేను పేర్కొన్న భావానికి సంబంధించిన సుప్రసిద్ధమైన దివ్య ఖుర్ఆన్ సూక్తులు చాలా ఉన్నాయి.

వివరణ

గ్రంథకర్త ఈ అధ్యాయాన్ని ఎంతో క్లుప్తంగా వివరించినప్పటికీ ఇది ఎంతో సమగ్రమైనది. ఇస్లామీయ ప్రబోధనల సారాంశమంతా ఇందులోకి వచ్చేసింది. ఇస్లాం ధర్మం వైరాగ్యాన్ని (రహ్బానియ్యత్ను) బోధించదు. మనిషి మనశ్శాంతి కోసం సామూహిక జనజీవనం నుండి పారిపోయి కొండల్ని, అడవుల్ని ఆశ్రయించాలని చెప్పదు. పైగా మనిషి సంఘంలోనే జీవిస్తూ దేవుని హక్కులతో పాటు తోటి మానవుల హక్కుల్ని కూడా నిర్వర్తించడమే గొప్పతనమని అంటుంది. ధర్మాధర్మాల సంఘర్షణలో ధర్మ ఔన్నత్యం కోసం కృషిచేస్తూ, అధర్మాన్ని సంఘం నుండి పారద్రోలటానికి ప్రయత్నించాలి. దానికోసం జీవితంలో ఎదురయ్యే కష్టాలను, కడగండ్లను ఓర్పుతో, నేర్పుతో మార్కొనే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. అందుకే ఒక హదీసులో చెప్పబడింది- ప్రజలతో సంబంధాలు పెట్టుకోకుండా వారినుండి ఎదురయ్యే ఇబ్బందుల్ని ఓర్చుకోలేని విశ్వాసికన్నా ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ వారివల్ల కలిగే ఇబ్బందుల్ని ఓర్చుకునేవాడే శ్రేష్ఠుడు అని.